रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 5=00 Paise
మూల్యము : రూ. 5=00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं १ नई दिल्ली सोमवार १२ नवम्बार, २०० ७ /३० असवीयुजा खण्ड १४
No. 1 New Delhi Monday 12 November, 2007/30 Aashviuja Vol. 14
సంఖ్య 1 న్యూఢిల్లీ సోమవారము 12 నవంబర్, 2007/30 ఆశ్వీయుజ సంపుటము 14

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 5th June, 2007/20 Adika Jaista, 1929 Sarvajith

The Translations in Telugu of the following Acts namely:-

(1) The Poisons Acts, 1919 (Act No. 12 of 1919); (2) The Maternity Benefit Act, 1961 (Act No. 53 of 1961); (3) The Contempts of Court Act, 1971 (Act No. 70 of 1971); (4) The Cable Television Networks Act, 1995 (Act No. 7 of 1995) and (5) The Technological Development Board Act, 1995 (Act No. 44 of 1995) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) విషముల చట్టము, 1919 (1919 లోని 12వ చట్టము); (2) ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 (1961 లోని 53వ చట్టము); (3) న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 (1971 లోని 70వ చట్టము); (4) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 (1995 లోని 7వ చట్టము) మరియు (5) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 (1995 లోని 44వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995

## (1995 లోని 7వ చట్టము)

(25 మార్చి, 1995)

దేశములో కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల నిర్వహణను క్రమబద్ధీకరించుటకు మరియు దానికి సంబంధించిన లేదా ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క నలుబది అరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

### అధ్యాయము - I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము

(2) ఇది యావత్ భారతదేశమునకు విస్తరించును.

(3) ఇది 1994, సెప్టెంబరు 29వ తేదీన అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. ఈ చట్టములో, సందర్భము అన్యథా అపేక్షించిననే తప్ప,- నిర్వచనములు

(ఎ) "ప్రాధికృత అధికారి" అనగా అతని యొక్క స్థానిక అధికారితా పరిధిలో,-

(i) జిల్లా మేజిస్ట్రేటు; లేదా

(ii) సబ్- డివిజనలు మేజిస్ట్రేటు; లేదా

(iii) పోలీసు కమీషనరు;

అని అర్థము మరియు కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వముచే అధికారిక గెజెటులో ఆ ప్రభుత్వము నిర్ధారణ చేసినట్టి స్థానిక అధికారితా పరిధి కొరకు అధిసూచించబడిన ఎవరేని ఇతర అధికారి చేరియుండును;

(ఎఎ) "కేబులు ఆపరేటరు" అనగా కేబులు నెట్‌వర్కు ద్వారా కేబులు సర్వీసు సమకూర్చు లేదా ఇతర విధముగా నియంత్రణ చేయు లేదా కేబులు టెలివిజను నెట్‌వర్కు యొక్క యాజమాన్యము మరియు నిర్వహణ కొరకు బాధ్యతవహించు ఎవరేని వ్యక్తి అని అర్థము;

(బి) "కేబులు సర్వీసు" అనగా కేబుళ్ల ద్వారా కార్యక్రమములను ప్రసారము చేయుట అని అర్థము. ఇందులో కేబుళ్ల ద్వారా ఏవేని బ్రాడ్‌కాస్టు టెలివిజను సంకేతాలను పునః ప్రసారము చేయుట చేరియుండును;

(సి) "కేబులు టెలివిజను నెట్‌వర్కు" అనగా అనేక మంది చందాదారులు గ్రహించుట కొరకై కేబులు సర్వీసును సమకూర్చుటకు రూపకల్పన చేయబడిన పరిమిత పరిధిలో ప్రసారణ మార్గాలు, మరియు అనోసియేటేడు సంకేత ఉత్పాదన, నియంత్రణ మరియు పంపిణీ పరికరములతో కూడియున్న ఏదేని వ్యవస్థ అని అర్థము;

1956లో 1. (డి) "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదములో నిర్వచింపబడిన కంపెనీ అని అర్థము;

(ఇ) "వ్యక్తి" అనగా,-

(i) భారతదేశ పౌరుడైన వ్యక్తి;

(ii) వ్యక్తుల అసోసియేషను లేదా నిగమితమైనదైనను, కాకున్నను భారత పౌరులు సభ్యులుగాయున్న వ్యక్తుల నికాయము;

(iii) భారత పౌరులు యాభైఒక శాతానికి తక్కువ కాకుండా చెల్లించిన వాటా మూలధనము కలిగియున్నట్టి కంపెనీ; అని అర్థము.

(ఎఫ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింది నియమముల ద్వారా విహితపరచ బడిన, అని అర్థము;

(జీ) "కార్యక్రమము" అనగా ఏదేని టెలివిజన్ ప్రసారము అని అర్థము మరియు ఇందులో--

(i) వీడియో క్యాసెట్టు రికార్డర్లు లేదా వీడియో క్యాసెట్టు ప్లేయర్ల ద్వారా ఫిల్ములు, చిత్రములు, నాటకములు, ప్రకటనలు మరియు ధారావాహికల ప్రదర్శన;

(ii) ఏదేని శ్రావ్య లేదా దృశ్య లేదా శ్రావ్య దృశ్య ప్రత్యక్ష ప్రదర్శన లేదా సమర్పణ;

చేరియుండును మరియు "ప్రోగ్రామింగు సర్వీసు" అను పదబంధమును తదను సారముగా అన్వయించుకొనవలెను.

(హెచ్) "రిజిస్ట్రీకరణ ప్రాధికారి" అనగా ఈ చట్టము క్రింద రిజిస్ట్రీకరణ ప్రాధికారి కృత్యములు నిర్వర్తించుటకు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ప్రాధికారి అని అర్థము;

(ఐ) "చందాదారు" అనగా కేబులు ఆపరేటరుకు సూచించబడిన ప్రదేశము వద్ద ఎవరేని ఇతర వ్యక్తికి తదుపరి ప్రసారము చేయకుండా టెలివిజను నెట్‌వర్కు సంకేతాలను గ్రహించు వ్యక్తి అని అర్థము.

## అధ్యాయము - 2

## కేబులు టెలివిజను నెట్‌వర్కు క్రమబద్ధీకరణ

3. ఈ చట్టము క్రింద కేబులు ఆపరేటరుగా రిజిష్టరు అయిననే తప్ప, ఏ వ్యక్తియు కేబులు టెలివిజన్ నెట్‌వర్కును నిర్వహించరాదు: — రిజిష్ట్రేషను అయిననే తప్ప, కేబులు టెలివిజను నెట్‌వర్కును నిర్వహించరాదు.

అయితే, ఈ చట్టము ప్రారంభమునకు పూర్వము నుండి కేబులు టెలివిజను నెట్‌వర్కును నిర్వహించుచున్న వ్యక్తి దానిని అట్టి ప్రారంభము నుండి తొంబది దినముల వరకు కొనసాగించవచ్చును; మరియు సదరు కాలావధి లోపల 4వ పరిచ్ఛేదము క్రింద అతడు కేబులు ఆపరేటరుగా రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేసికొనినయెడల, ఆ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయబడునంతవరకు లేదా రిజిస్ట్రీకరణ ప్రాధికారి ఆ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు చేయుటకు నిరాకరించునంత వరకు దానిని కొనసాగించవచ్చును.

4. (1) కేబులు టెలివిజన్ నెట్‌వర్కును నిర్వహిస్తున్న లేదా నిర్వహించ తలచుచున్న వ్యక్తి కేబుల్ ఆపరేటరుగా రిజిస్ట్రీకరణ కొరకు రిజిస్ట్రీకరణ ప్రాధికారికి దరఖాస్తు చేసికొనవచ్చును. — కేబులు ఆపరేటరుగా రిజిస్ట్రీకరణ.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రుసుముతోను కూడివుండవలెను.

(3) దరఖాస్తు అందిన మీదట, దరఖాస్తుదారు కావలసిన సమాచారము నంతను సమకూర్చినాడని రిజిస్ట్రీకరణ ప్రాధికారి సంతృప్తిచెందవలెను మరియు అట్లు సంతృప్తిచెందిన మీదట దరఖాస్తుదారును కేబులు ఆపరేటరుగా రిజిస్టరు చేసికొని ఆ మేరకు రిజిస్ట్రీకరణ ధృవపత్రమును అతనికి గ్రాంటు చేయవలెను.

అయితే, రిజిస్ట్రీకరణ ప్రాధికారి, 2వ పరిచ్ఛేదపు ఖండము (ఇ)లో నిర్దిష్టపరచబడిన షరతులను దరఖాస్తుదారు నెరవేర్చలేదని రూఢిగా విశ్వసించినచో వ్రాతపూర్వకముగా రికార్డు చేయదగిన మరియు దరఖాస్తుదారుకు అందజేయదగిన కారణములపై అతనిని రిజిస్టరు చేయుటకు తిరస్కరించవచ్చును.

4-ఏ. (1) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుట అవసరమని అభిప్రాయపడినప్పుడు అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అందులో నిర్దిష్టపరచిన తేదీ నుండి ప్రతియొక్క కేబులు ఆపరేటరు ఏదేని పే-ఛానలు యొక్క కార్యక్రమమును ప్రసారణ వ్యవస్థ ద్వారా ప్రసారము లేదా పున:ప్రసారము చేయుట తప్పనిసరి చేయవచ్చును మరియు వేరువేరు రాజ్యములు, నగరములు, పట్టణములు లేక సందర్భానుసారముగా ప్రాంతముల కొరకు వేరువేరు తేదీలను నిర్దిష్టపరచవచ్చును. — ప్రసారణ వ్యవస్థ మొదలగు వాటి ద్వారా కార్యక్రమముల ప్రసారము.

(2) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుట అవసరమని అభిప్రాయపడినయెడల, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా మౌలిక సేవ శ్రేణిలో కూడియున్న ఛానెళ్ల ప్యాకేజీలో చేర్చవలసిన ఒకటి లేక అంతకెక్కువ ఫ్రీటు-ఏయిర్-ఛానళ్లను నిర్దిష్టపరచవచ్చును మరియు వినోదము, సమాచారము, విద్యతో

కూడిన కార్యక్రమము మరియు అట్టి ఇతర కార్యక్రమములను విషయాల వారీగా అందించుట కొరకు ఏదేని లేక ఇంకా అటువంటి ఎక్కువ ఛానళ్లను ఆ అధిసూచనలో నిర్దిష్టపరచవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము, ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనిన అధిసూచనలో ఆ ఉపపరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము మౌలిక సేవ శ్రేణిలో కూడియున్న ఛానళ్ల ప్యాకేజిలో చేర్చబడునట్టి ఫ్రీ-టు-ఎయిర్ ఛానెళ్ల సంఖ్యను నిర్దిష్టపరచవచ్చును మరియు వేరువేరు రాజ్యములు, నగరములు, పట్టణములు లేదా సందర్భానుసారముగా ప్రాంతముల కొరకు వేరువేరు సంఖ్యలను నిర్దిష్టపరచవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుట అవసరమని అభిప్రాయపడినయెడల, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి కేబుల్ ఆపరేటరుచే ఏర్పాటు చేయబడిన మౌలిక సేవ శ్రేణిలో ప్రసారము చేసిన కార్యక్రమములను అందించినందుకుగాను కేబులు ఆపరేటరు చందాదారుడి నుండి డిమాండు చేయదగిన గరిష్ట మొత్తమును నిర్దిష్టపరచవచ్చును.

(5) ఉప-పరిచ్ఛేదము (4)లో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము, ఆ ఉప-పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము ఆ ఉప-పరిచ్ఛేదములో పేర్కొనిన అధిసూచనలో వేరువేరు గరిష్ట మొత్తములను వేరువేరు రాజ్యములు, నగరములు, పట్టణములు లేక సందర్భానుసారముగ ప్రాంతములకు నిర్దిష్టపరవచ్చును.

(6) ఈ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, మౌలిక సేవ శ్రేణిలోని కార్యక్రమములు, కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) సవరణ చట్టము, 2002 ప్రారంభమునకు అవ్యవహితపూర్వము ఉన్న రకం రిసీవర్ సెట్టు ద్వారా అట్టి రిసీవర్ సెట్టుకు ఏదేని ప్రసారణ వ్యవస్థను ఏ రీతిలోను జతచేయకుండ గ్రహించదగినవై ఉండవలెను.

(7) ప్రతియొక్క కేబులు ఆపరేటరు, అట్టి కేబులు ఆపరేటరుచే అందించబడు ప్రతియొక్క పేఛానలును గ్రహించుట కొరకు చెల్లించదగునట్టి చందా రేట్లు మరియు అట్టి చందాలను చెల్లించదగు నియమిత అంతరావధులను విహితపరచిన రీతిలో చందాదారులకు ప్రచారము చేయవలెను.

(8) కేబుల్ ఆరేటరు, కేబులు టెలివిజన్ నెట్‌వర్కు యొక్క సంకేతాలను గ్రహించుట కొరకు ఒక ప్రత్యేక రకం రిసీవరు సెట్టును కల్గివుండవలసినదిగా ఎవరేని చందాదారుడిని కోరరాదు:

అయితే, చందాదారుడు, పేఛానలులో ప్రసారము చేయబడు కార్యక్రమములను గ్రహించుట కొరకు అతడి రిసీవరు సెట్టుకు జతచేయబడునట్టి ప్రసారణ వ్యవస్థను వినియోగించవలెను:

(9) ప్రతియొక్క కేబులు ఆపరేటరు, కేబులు టెలివిజన్ నెట్‌వర్కు ద్వారా అట్టి కేబులు ఆపరేటరుచే అందించబడిన కేబులు సర్వీసుల విషయములో—

(i) మొత్తము చందాదారుల సంఖ్య;

(ii) చందా రేట్లు;

(iii) మౌలిక సేవ శ్రేణిలో ప్రసారము చేసిన కార్యక్రమములు లేక పేఛానలులో ప్రసారం చేసిన ప్రత్యేక కార్యక్రమము లేక కార్యక్రమముల సమూహామును గ్రహించుచున్నట్టి చందాదారుల సంఖ్య;

గురించి సమచారము ఉన్నట్టి నివేదికను విహితపరచిన ప్రరూపము మరియు రీతిలో కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను. మరియు అట్టి నివేదికను విహిత పరచబడునట్టి అంతరావధులలో నియమిత కాలములో సమర్పించవలెను మరియు అందులో ఎవరేని ప్రసారకర్తకు/బ్రాడ్‌క్యాస్టరుకు కేబులు ఆపరేటరు ద్వారా చెల్లించ దగిన ఏదేని రేటు మొత్తముయున్నచో ఆ రేటు మొత్తము తెలుపవలెను.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము,-

(ఎ) "ప్రసారణ వ్యవస్థ" అనగా కేబుల్ టెలివిజన్ నెట్‌వర్కు యొక్క సంకేతములను, రహస్య సంకేతములుగా మార్చిన ప్రరూపములో గాని లేక రహస్య సంకేతములుగా మార్చబడని ప్రరూపములో గాని, పంపినప్పుడు చందాదారుడి కోరిక మరియు అభ్యర్థనపై చందాదారుడి ఆవరణలో గల పరికరము లేక పరికరముల ద్వారా కేబుల్ ఆపరేటరు ఇచ్చిన ప్రాధికృత పరిమితుల మేరకు డికోడు చేయగల ఒక ఎలక్ట్రానిక్ పరికరము లేక ఏకీకృత వ్యవస్థగా రూపొందించిన ఎలక్ట్రానిక్ పరికరములు అని అర్థము.

(బి) "మౌలిక సేవ శ్రేణి" అనగా కేబులు ఆపరేటరు కేబులు టెలివిజన్ నెట్‌వర్కు సర్వీసును అందించుచున్న ప్రాంతములో చందాదారులకు అతడు ఏక ధరకు అందించిన ఫ్రీ-టు-ఏయిర్ ఛానెళ్ళ ప్యాకేజి అని అర్థము. మరియు అట్టి ఛానళ్ళు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) సవరణ చట్టము, 2002 ప్రారంభము నకు అవ్యవహితపూర్వము ఉన్న రకం రిసీవర్ సెట్టు ద్వారా అట్టి రిసీవరు సెట్టుకు ఏ విధమ్మైన ప్రసారణ వ్యవస్థను ఏ రీతిలోను జతచేయకుండగనే చందాదారులచే వీక్షించుట కొరకు గ్రహించదగియుండును.

(సి) "ఛానెలు" అనగా కార్యక్రమ ప్రసారము కొరకు వినియోగించిన ఫ్రిక్వెన్సీల సమూహాము;

(డి) కేబులు టెలివిజన్ నెట్‌వర్కు సంకేతమునకు సంబంధించి "రహస్య సంకేతములుగా మార్చిన" అనగా సంకేతములను గ్రహించుట కొరకు తగిన పరికరము లేని పక్షంలో సంకేతము అస్పష్టముగా ఉండునట్లు ఒక క్రమ పద్ధతిలో అట్టి సంకేతములను మార్చుట అని అర్థము. మరియు "రహస్య సంకేతములుగా మార్చబడని" అను పదబంధమును తదనుసారముగ అన్వయించుకొనవలెను;

(ఇ) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుకు సంబంధించి "ఫ్రీ-టు-ఏయిర్ ఛానెలు" అనగా చందాదారుడు ఛానెలును గ్రహించుటకు తన రిసీవరు సెట్టుకు జతచేయవలసి ఉన్నట్టి ప్రసారణ వ్యవస్థను వినియోగించకొనకుండ గ్రహించు ఛానెలు అని అర్థము;

(ఎఫ్) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుకు సంబంధించి "పేఛానలు" అనగా చందాదారుడు ఛానెలును గ్రహించుటకు తన రిసీవరు సెట్టుకు జతచేయవలసినట్టి ప్రసారణ వ్యవస్థను వినియోగించవలసియుండునట్టి ఛానెలు అని అర్థము."

కార్యక్రమ నియమావళి: 5. విహితపరచబడిన కార్యక్రమ నియమావళి కనుగుణంగా ఉన్నట్టి కార్యక్రమము అయిననే తప్ప ఏదేని కార్యక్రమమును ఏ వ్యక్తియూ కేబులు సర్వీసు ద్వారా ప్రసారము గాని లేదా పున:ప్రసారము గాని చేయరాదు.

ప్రకటన నియమావళి: 6. విహితపరచబడిన ప్రకటన నియమావళి కనుగుణంగా ఉన్నట్టి ప్రకటన అయిననే తప్ప, ఏ ప్రకటనన్నైనను ఏ వ్యక్తియూ కేబులు సర్వీసు ద్వారా ప్రసారము గానీ లేదా పున:ప్రసారము గాని చేయురాదు.

రిజిష్టరు నిర్వహణ: 7. ప్రతి కేబులు ఆపరేటరు, ఒక నెల కాలావధిలో కేబులు సర్వీసు ద్వారా ప్రసారమ్మైన లేదా పున:ప్రసారమ్మైన కార్యక్రమములను సంక్షిప్తముగా తెలియజేయు నట్లుగా విహితపరచబడిన ప్రరూపములో ఒక రిజిష్టరును నిర్వహించవలెను. మరియు అట్టి రిజిష్టరును, సదరు కార్యక్రమములు వాస్తవముగా ప్రసారము లేదా పున:ప్రసారము అయిన తరువాత ఒక సంవత్సర కాలావధి వరకు, కేబులు ఆపరేటరు నిర్వహించవలెను.

దూరదర్శను ఛానెళ్ళను తప్పనిసరిగా ప్రసారము చేయుట: 8. (1) ప్రతి కేబులు ఆపరేటరు, కేబులు టెలివిజను నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) సవరణ చట్టము, 2000 ప్రారంభము నుండి, కనీసము రెండు దూరదర్శను టెరెస్ట్రియల్ ఛానెళ్ళను మరియు ప్రైమ్ బ్యాండులో రాజ్యములోని ఒక ప్రాంతీయ భాషా ఛానెలును టెరెస్ట్రియల్ ఫ్రీక్వెన్సీలను తీసికొనిపోవు ఫ్రీక్వెన్సీలు కాకుండా ఇతరమ్మైనట్టి ఫ్రీక్వెన్సీలపై శాటిలైట్ విధానములో పున:ప్రసారము చేయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన దూరదర్శను ఛానెళ్ళను, అట్టి ఛానెళ్ళలో ప్రసారమ్మైన ఏదేని కార్యక్రమమును ఎటువంటి తొలగింపు లేదా మార్పు లేకుండా పున:ప్రసారము చేయవలెను.

(3) ప్రసారభారతి (ఆకాశవాణి) చట్టము, 1990 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన ప్రసారభారతి (ఆకాశవాణి), కేబులు ఆపరేటరు ద్వారా కేబులు సర్వీసులో పున:ప్రసారము చేయబడు ప్రతి దూరదర్శను ఛానెలు పేరు, సంఖ్యను మరియు అట్టి ఛానెళ్ళను గ్రహించి పున:ప్రసారము చేయు రీతిని అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవచ్చును.

కేబులు టెలివిజను నెట్‌వర్కులో ప్రామాణికమ్మైన పరికరములు వాడుట. 1986లో 63: 9. భారత ప్రమాణముల సంస్థ చట్టము, 1986 యొక్క నిబంధనల ననుసరించి భారత ప్రమాణముల సంస్థచే భారత ప్రమాణము యొక్క స్థాపన మరియు ప్రచురణ తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి ముగియునట్టి తేదీన మరియు ఆ తేదీ నుండి ఏ కేబులు ఆపరేటరు అయినను, తన కేబులు టెలివిజను నెట్‌వర్కులో, పైన చెప్పబడిన భారత ప్రమాణముల కనుగుణమ్మైనట్టి పరికరములను తప్ప, అట్టి ఏవేని పరికరములను వాడరాదు;

"అయితే, 4-ఏ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము అవసరమ్మైన పరికరమును, సదరు ప్రయోజనము నిమిత్తము సదరు చట్టము యొక్క నిబంధనల ననుసరించి ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన అధిసూచనలో నిర్దిష్టపరచిన తేదీ నుండి ఆరు మాసముల లోపల కేబులు ఆపరేటరు తన కేబులు టెలివిజన్ నెట్‌వర్కులో అమర్చవలెను."

10. ప్రతి కేబులు ఆపరేటరు, తనచే నిర్వహించబడుతున్న టెలివిజన్ నెట్‌వర్కు, ప్రాధికృత టెలికమ్యూనికేషను వ్యవస్థకు ఏ విధముగాను అంతరాయము కలిగివుండ కుండా, జాగ్రత్తవహించవలెను.

కేబులు టెలివిజను నెట్‌వర్కు ఏదేని టెలి-కమ్యూనికేషను వ్యవస్థకు అంతరాయము కలిగించకుండుట.

## అధ్యాయము - 3

## కొన్ని పరికరముల జప్తు మరియు అధిహరణ

11. (1) పరిచ్ఛేదములు 3,4-ఏ,5,6 లేక 8 యొక్క నిబంధనలను ఎవరేని కేబులు ఆపరేటరు ఉల్లంఘించినాడని లేదా ఉల్లంఘించుచున్నాడని ఎవరేని ప్రాధికృత అధికారి విశ్వసించుటకు కారణముయున్నచో ఆయన కేబులు టెలివిజను నెట్‌వర్కు నిర్వహణ నిమిత్తము అట్టి కేబులు ఆపరేటరు వాడుచున్న పరికరమును జప్తు చేయవచ్చును.

కేబులు టెలివిజను నెట్‌వర్కు నిర్వహణ కొరకు వాడిన పరికరములను జప్తుచేయుటకు అధికారము.

(2) ఏ జిల్లా న్యాయాధికారి అధికారితాపరిధి యొక్క స్థానిక హద్దుల లోపల అట్టి జప్తు జరిగినదో ఆ జిల్లా న్యాయాధికారి యొక్క ఆమోదము పొందిననే తప్ప, జప్తు జరిగిన తేదీ నుండి పది దినముల కాలావధికి మించి ప్రాధికృత అధికారి అట్టి పరికరములను తన స్వాధీనము నందుంచుకొనరాదు.

12. 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జప్తు చేయబడిన పరికరములు, ఏ కేబులు ఆపరేటరు వద్ద నుండి జప్తు చేయబడినవో ఆ ఆపరేటరు, 4వ పరిచ్ఛేదము క్రింద కేబులు ఆపరేటరుగా అతడు రిజిస్టరు అయివున్ననే తప్ప, అట్టి పరికరములు జప్తు చేయబడిన తేదీ నుండి ముప్పది దినముల లోపల అధిహరణకు లోనగును.

అధిహరణ.

13. 11వ లేదా 12వ పరిచ్ఛేదములో పేర్కొనిన పరికరముల జప్తు లేదా అధిహరణ ఏదియూ, ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని శిక్షకు వ్యధితుడైన వ్యక్తిని పాత్రుని చేయుటను నివారించదు.

పరికరముల జప్తు లేక అధిహరణ ఇతరమైన శిక్షను విధించుటకు అడ్డంకి కాదు.

14. (1) 12వ పరిచ్ఛేదములో పేర్కొనిన పరికరముల అధిహరణను గూర్చి అధినిర్ణయించుచూ, అట్టి పరికరముల అధిహరణ ఏ ఆధారములపై ప్రతిపాదించ బడినదో ఆ ఆధారములను తెలియపరచుచూ కేబులు ఆపరేటరుకు వ్రాతమూలకమైన నోటీసును మరియు ఆ నోటీసులో నిర్దిష్టపరచిన యుక్తమైన గడువులోపల ఆ అధిహరణపై వ్రాతమూలకమైన దరఖాస్తును చేసుకొనుటకు మరియు అతడు కోరినయెడల ఈ విషయములో విన్నవించుకొనుటకు, యుక్తమైన అవకాశమును ఇచ్చిననే తప్ప, ఎట్టి ఉత్తరువును చేయరాదు:

జప్తు చేయబడిన పరికరములను గురించి కేబులు ఆపరేటరుకు అవకాశము నిచ్చుట.

అయితే, పరికరములు జప్తు చేయబడిన తేదీ నుండి పది దినముల కాలావధి లోపల అట్టి నోటీసు ఏదియూ ఈయబడనియెడల ఆ కాలావధి ముగిసిన తరువాత, ఏ కేబులు ఆపరేటరు స్వాధీనము నుండి అట్టి పరికరములు జప్తు చేయబడినవో అతనికి వాటిని తిరిగి ఈయవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ప్రతియొక్క హొజరీడింగునకు సివిలు ప్రక్రియా
1908లో 5. స్మృతి, 1908 యొక్క నిబంధనలు వర్తించును.

అపీలు. 15. (1) పరికరముల అధిహరణను గురించి న్యాయ నిర్ణయము చేయుచూ న్యాయస్థానము తెలిపిన నిర్ణయము వలన వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, అట్టి న్యాయస్థానపు నిర్ణయముపై అపీలు చేయదగు న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చును.

(2) అపీలు న్యాయస్థానము, అప్పీలుదారుకు ఆకర్ణింపబడుటకు అవకాశము నిచ్చిన మీదట, అప్పీలు చేయబడిన నిర్ణయమును ఖాయపరచుచూ, మార్పు చేయుచూ లేదా పునరీక్షించుచూ తాము సబబని భావించునట్టి ఉత్తరువును చేయ వచ్చును లేదా అవసరమైనచో అదనపు సాక్ష్యమును తీసికొనిన మీదట తాము సబబని భావించునట్టి ఆదేశములతో కేసును తాజా నిర్ణయము లేక సందర్భానుసారముగా న్యాయ నిర్ణయము కొరకు వెనుకకు త్రిప్పి పంపవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద చేయబడిన న్యాయస్థానపు ఉత్తర్వుపై తదుపరి అప్పీలు ఏదియూ ఉండదు.

## అధ్యాయము - 4

## అపరాధములు మరియు పెనాల్టీలు

ఈ చట్టపు నిబంధనలు ఉల్లంఘించి నందుకు శిక్ష.

16. (1) ఈ చట్టపు ఏవేని నిబంధనలను ఉల్లంఘించు వారెవరైననూ,-

(ఎ) మొదటి అపరాధమునకు రెండు సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతోను లేక ఒక వెయ్యి రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేక రెండింటితోను;

(బి) ఇకమీదట ప్రతి అపరాధమునకు అయిదు సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతోను మరియు అయిదువేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను;

శిక్షింపబడుదురు.

1974లో 2. (2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, 4-ఏ పరిచ్ఛేదము యొక్క ఉల్లంఘన, ఈ పరిచ్ఛేదము క్రింద సంజ్ఞేయమైన అపరాధమై యుండును.

కంపెనీలచే అపరాధములు.

17. (1) ఈ చట్టము క్రింది అపరాధము ఒక కంపెనీ చేసినపుడు, ఆ అపరాధము జరిగినప్పుడు, ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణకు ఇన్‌ఛార్జిగా ఉన్న లేక బాధ్యతవహించిన ప్రతి వ్యక్తియును అదే విధంగా ఆ కంపెనీయు, ఆ అపరాధము చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలకును, శిక్షకును పాత్రుడగును.

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా ఆ అపరాధము జరిగినదని మరియు అట్టి అపరాధ నివారణకై తగిన జాగ్రత్త అంతయు తీసికొనినట్లు రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదీయు అతనిని ఈ చట్టము క్రింద ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింది అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని రుజువైనయెడల లేక వారి నిర్లక్ష్యం వలన ఆ అపరాధము జరిగినదని ఆపాదించదగినయెడల, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను, మరియు తదనుసారముగా చర్యలకును శిక్షకును పాత్రుడగును:

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము--

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమనికాయము అని అర్థము, ఈ పదపరిధియందు ఫర్మ, లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఒక ఫర్మకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మలోని భాగస్వామి అని అర్థము.

18. ఎవరేని ప్రాధికృత అధికారిచే వ్రాతమూలకమైన ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానముగాని సంజ్ఞానము చేయరాదు. అపరాధముల సంజ్ఞానము.

## <u>అధ్యాయము - 5</u>

## <u>వివిధ విషయములు</u>

19. ఎవరేని ప్రాధికృత అధికారి, ఏదేని కార్యక్రమము లేక ఛానెలు ప్రసారము లేక పునఃప్రసారము, 5వ పరిచ్ఛేదము క్రింద పేర్కొనిన కార్యక్రమ నియమావళికి మరియు 6వ పరిచ్ఛేదము క్రింద పేర్కొనిన వ్యాపార ప్రకటన నియమావళికి అనుగుణముగా లేదని లేక దాని వలన మతము, జాతి, భాష, కులము లేదా సంఘము లేక ఏదేని ఇతర కారణముపై వివిధ మతముల, జాతుల, భాషల లేక ప్రాంతీయ వర్గములు లేక కులములు లేక సంఘముల మధ్య సామరస్యమును లేక సంఘముల మధ్య సామరస్యమును లేక శత్రుత్వ భావనలను, ద్వేషము లేక దురభిప్రాయమును ప్రోత్సహించుటకు అవకాశమున్నదని లేదా ప్రజా ప్రశాంతికి భంగము వాటిల్లునని ప్రజాహితము దృష్ట్యా వెంటనే అట్లు చేయుట ఉపయుక్తము లేక అవసరమని భావించిన యెడల ఉత్తరువు ద్వారా అట్టి ప్రసారము లేక పునఃప్రసారము చేయుట నుండి ఎవరేని కేబులు ఆపరేటరును నిషేధించవచ్చును. ప్రజాహితము దృష్ట్యా కొన్ని కార్యక్రమాల ప్రసారమును నిషేధించుటకు అధికారము.

20. (1) కేంద్ర ప్రభుత్వము, ప్రజాహితము దృష్ట్యా అవసరమని లేక అట్లు చేయుట ఉపయుక్తమని భావించినచో, ఈ విషయమై అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి ప్రదేశములలో ఏదేని కేబులు టెలివిజన్ నెట్‌వర్కు నిర్వహణను నిషేధించవచ్చును. ప్రజాహితము దృష్ట్యా కేబులు టెలివిజను నెట్‌వర్కు నిర్వహణను నిషేధించుటకు అధికారము.

(2) కేంద్ర ప్రభుత్వము,--

(i) భారతదేశ సార్వభౌమత్వము లేక సమైక్యత; లేక

(ii) భారతదేశ భద్రత; లేక

(iii) ఏదేని విదేశముతో భారతదేశ స్నేహపూర్వక సంబంధములు; లేక

(iv) ప్రజా శాంతి, సభ్యత లేక నైతికత,

ప్రయోజనముల దృష్ట్యా అవసరమని లేక అట్లు చేయుట ఉయుక్తమని భావించినయెడల, అది ఉత్తరువు ద్వారా ఏదేని ఛానెలు లేదా కార్యక్రమ ప్రసారమును లేక పున:ప్రసారమును క్రమబద్ధీకరించవచ్చును లేక నిషేధించవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము, ఏదేని ఛానెలు యొక్క ఏదేని కార్యక్రమము, 5వ పరిచ్ఛేదములో పేర్కొనిన కార్యక్రమ నియమావళికి లేక 6వ పరిచ్ఛేదములో పేర్కొనిన వ్యాపార ప్రకటన నియమావళికి అనుగుణముగా లేదని అభిప్రాయపడినయెడల, అది ఉత్తరువు ద్వారా అట్టి కార్యక్రమ ప్రసారమును లేదా పున:ప్రసారమును క్రమబద్ధీకరించవచ్చును లేదా నిషేధించవచ్చును.

ఇతర శాసనముల వర్తింపునకు అడ్డంకి కాకుండుట. 1940లో 23. 1948లో 8. 1950లో 12. 1950లో 26. 1952లో 37. 1954లో 21. 1954లో 37. 1955లో 42. 1957లో 14. 1958లో 43. 1986లో 60. 1986లో 68.

21. ఈ చట్టము యొక్క నిబంధనలు ఔషధములు మరియు సౌందర్య ప్రసాదనముల చట్టము, 1940, ఔషధ తయారీ చట్టము, 1948, చిహ్నములు మరియు పేర్లు (అనుచిత ఉపయోగ నివారణ) చట్టము, 1950, ఔషధ నియంత్రణ చట్టము, 1950, చలనచిత్రముల చట్టము, 1952, ఔషధములు మరియు చమత్కార చికిత్సల (ఆక్షేపణీయ ప్రకటనల) చట్టము, 1954, ఆహార కల్తీ నివారణ చట్టము, 1954, బహుమతి పోటీల చట్టము, 1955, కాపీరైటు చట్టము, 1957, వర్తక మరియు వ్యాపార చిహ్నముల చట్టము, 1958, మహిళల అశ్లీల వినియోగ (నిషేధ) చట్టము, 1986 మరియు వినియోగదారుల రక్షణ చట్టము, 1986 లకు అదనముగాను మరియు వాటిని న్యూనతపరచునట్లు కాకుండాను ఉండును.

నియమములు చేయుటకు అధికారము.

22. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను అట్టి నియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింది దరఖాస్తు ప్రరూపము మరియు చెల్లించవలసిన రుసుము;

(ఎఎ) 4-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (7) క్రింద చందా రేట్లను ప్రకటించవలసిన రీతి మరియు అట్టి చందాలు చెల్లించవలసిన నియతకాలిక అంతరావధులు;

(ఎఎఎ) 4-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (9) క్రింద నివేదికను సమర్పించవలసిన ప్రరూపము మరియు రీతి మరియు ఆ ఉప-పరిచ్ఛేదము క్రింద నియమిత కాలములో అట్టి నివేదిక సమర్పించవలసినట్టి అంతరావధి;

(బి) 5వ పరిచ్ఛేదము క్రింది కార్యక్రమ నియమావళి;

(సి) 6వ పరిచ్ఛేదము క్రింది వ్యాపార ప్రకటన నియమావళి;

(డి) 7వ పరిచ్ఛేదము క్రింద కేబులు అపరేటరు నిర్వహించవలసిన రిజిష్టరు ప్రరూపము;

(ఇ) విహితపరచబడవలసిన లేక విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీల్మైనంత శీఘ్రముగా, పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షంలో, అది అధివేశనములో ఉన్నప్పుడు, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించిన అనుక్రమ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక అనుక్రమ అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమములు చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే అమలు కలిగియుండును. లేక సందర్భానుసారముగా అది ఎట్టి ప్రభావమును కలిగియుండదు. అయినప్పటికిని, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

23. (1) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) అధ్యాదేశము, 1995 ఇందుమూలముగా రద్దుచేయబడినది. రద్దు మరియు వ్యావృత్తులు: 1995 లోని 3వ అధ్యాదేశము.

(2) అట్లు రద్దు అయినప్పటికినీ, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని పని లేక తీసికొనిన ఏదేని చర్య ఈ చట్టము యొక్క తదనుగుణమైన నిబంధన క్రింద చేసినట్లు లేక తీసికొనినట్లుగా భావించబడవలెను.

F.No: 4